*దక్షుడు చేసిన యజ్ఞం నవల చిత్రిక అర్పించింది. ఈ "దక్షుడు చేసిన యజ్ఞం"లో శకుంతల నా మాజికాగ్నికి ఆహుతయింది.*

పిల్లలు ఇద్దరూ పాఠం వినడం మానేసినట్లు అనిపించి, చెప్పడం ఆపేశాడు వాసు. సాయంకాలం ఆరు గంటలు దాటింది. వెన్నెల వస్తోంది.

"మేస్టారూ నాకు భయమేస్తోంది" ఎనిమిదేళ్ళ పిల్ల ఉమ అంది. "నాకూ భయమే" తల వంచుకుని ఒక్క గుక్కలో అనేశాడు ఆమె తమ్ముడు రామం. వాళ్ళని ఎలా ఊరడించాలో ఓ అర నిమిషం ఆలోచించాడు వాళ్ళ ప్రైవేట్ మేస్టారు వాసు. తేలిగ్గా నవ్వుతూ "మీ ఇంట్లో మీకు భయందేనికి; నేను సాయం వున్నాగా! మీ అమ్మా, నాన్నా, మామ్మ రేపీ పాటికల్లా వచ్చేస్తారు. తీర్థం నుంచి మీకు జీళ్ళూ, బొమ్మలూ కూడా తెస్తారు" అంటుంటే, "అసలీ తీర్థాలూ, యాత్రలూ దేముడు ఎందుకు పెట్టాడో!" అంది ఉమ.

"ఇంకెందుకు? మన్ని ఏడిపించడానికి" రామం.

"తప్పురా. అలా అంటే కళ్ళోతాయి. దేముణ్ణి తిట్టచ్చా?"

"మరైతే దేముడు చిన్న పిల్లల్నిలా కష్టపెట్టచ్చా!?"

వివాదం స్థాయి పెరుగుతోంది. వాదన వేడిలో "వేదన" మరుగౌతా పటాన్ని ముచ్చటగా చూస్తున్నాడు వాసు. తమ నిజమైన కష్టాల్ని మరిచిపోడానికి రోడ్డుపక్క గట్టుమీద కూర్చుని ఢిల్లీలోనూ, లండన్‌లోనూ వున్న అబద్ధపు రాజకీయాల్ని విపులంగా చర్చిస్తారు మనుషులు. ఆ పెద్దలకీ, ఈ పిల్లలకీ బుద్ధికౌలతలో తేడా ఉంటుందా అసలు అనుకున్నాడు వాసు.

అక్క ధాటికి తట్టుకోలేక టాక్టిక్స్ మార్చాడు రామం "మేస్టార్ని అడుగు తీర్థాలు, యాత్రలు ఎవరు పెట్టారో" అని తప్పించుకున్నాడు.

"వార్తాపత్రిక, రేడియో, సినిమా లేని రోజుల్లో మనుషులే మొదలెట్టారు యాత్రలు పూర్వం- కొత్త నాలుగు సంగతులూ తెలుస్తాయని. ఇప్పుడు యాత్రలకి విలువ తగ్గిపోయినా, ఏదో పుణ్యమనే నమ్మకం మాత్రం మిగిలింది. అయినా ఇందులో మీరు బాధపడేదేముంది!" వివరిస్తున్నాడు వాసు. పిల్లలకి మనం అనుకున్నదానికంటె ఎక్కువే అవగాహన వుంటుందని అతనికి తెలుసు. అతను దేశం తిరిగొచ్చినవాడు. ముప్ఫై ఏళ్ళ జీవితంలో మూడువందల ఏళ్ళ అనుభవం వున్నవాడు. ఈ దేశపు జీవనాడి పల్లెల్లో ఉందని దాన్ని శక్తిమయం చేస్తే తప్ప జాతికి భవిష్యత్తు లేదని నమ్మి ఎమ్మే పాసయ్యాక ఉద్యోగాలకోసం చూడకుండా నేరుగా వచ్చి ఈ ఊళ్ళో ఉండసాగాడు. ఊళ్ళో పిల్లలకి ప్రైవేట్ ట్యూషన్లు, పత్రికలకి కథలు, వ్యాసాలు, పెద్దలకి చేయగలిగిన ఉపకారాలు చేసి పొట్ట పోసుకుంటున్నాడు ఆ బ్రహ్మచారి.

అడుగుల చప్పుడు వినిపించి ఆగిపోయాడు వాసు. శకుంతల. "బావుంది మేస్టారూ, మీ పాఠం. వాళ్ళు నిద్రతో ఎలా తూలుతున్నారో చూశారా? అన్నం తినిపిస్తాను రండి పిల్లలూ" అంది-వాసుని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తూ. ఉలిక్కిపడి లేచి ఆమెవెంట వెళ్ళారు ఉమా, రామం.



# దక్షుడు చేసిన యజ్ఞం

ఎం. ఆర్. బి. నరసింహారావు
ఇ. సి. హెచ్. వి. బసవరాజు

## 1

అది సుమారు రెండువందల గడపవున్న ఊరు! తాలూకా హెడ్ క్వార్టర్స్‌కి నాలుగు మైళ్ళు. ఉమ, రామం తాలూకా ఆఫీసులో పని చేస్తున్న సూరయ్యగారి పిల్లలు.

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ ఆలస్యం హి మనుష్యాణాం శరీరస్థో మహారిపుః।
నాస్త్యుద్యమ సమోబంధుః। కృత్వాయం నా వసీదతి॥

తమ బద్ధక స్వభావమే మనుష్యులకు పరమ శత్రువు. కృషిశీలుడు నశించడు. ఉద్యమపరత్వాన్ని పోలిన ఆత్మబంధువు వేరే లేదు.

కంఠస్థం చేయాలి

సూరయ్య ఈ ఊరు సదుపాయంగావుందని ఈ ఊళ్ళో, ఈ ఇంట్లో అద్దెకుంటున్నాడు. ఇంటి వోనరు రామయ్యగారి మేనకోడలు శకుంతల. రెండేళ్ళ క్రితం భర్త చని పోయాడు. మళ్ళీ పెళ్ళి ప్రయత్నాలు జరగలేదు. అప్పుడప్పుడు ఉబుసుపోకకి మేనమామ ఇంటికి వస్తూ వుంటుంది. ఇప్పుడామె మీద ఇంటి బాధ్యత వదలి అంతర్వేది తీర్థానికి వెళ్ళారు రామయ్యగారి కుటుంబం. తమ పిల్లలని వాళ్ళకి రెండేళ్ళనించీ ట్యూషన్ చెప్తున్న వాసు రక్షణలో ఉంచి సూరయ్య, అతని భార్యా, తల్లీ కూడా వెళ్ళారు.

ఒంటరిగా ఏదో ఆలోచిస్తూ ఉండి పోయాడు వాసు. పక్క వాటాలోంచి అన్నంతింటున్న పిల్లల అల్లరీ. శకుంతల బుజ్జగింపు మాటలూ అతని చెవిలో పడుతున్నాయి. శకుంతల పద్దెనిమిదేళ్ళ పిల్ల. ఏడాది కాబోలు భర్తతో గడిపింది. పిల్లల్లేరు. అయినా సహజంగానే ఆదరించే నేర్పు వచ్చేస్తుంది ఆడపిల్లలకి. కొందరు తల్లులు కన్నపిల్లల్నే హింసిస్తుంటారు. అది స్త్రీత్వం లోపించి కాదు. పైకి తెలీని బలహీనతో, రోగమో వాళ్ళని సహజ స్థితికి దూరం చేస్తుంది. శకుంతల ఎక్స్‌పర్ట్‌లా. కన్నతల్లిలా లాలిస్తోంది వాళ్ళని!

పిల్లలిద్దరూ పరుగెత్తుకొచ్చి మంచం మీదకుదూకి దుప్పట్లు ముసుగెట్టుకున్నారు. ముసుగులోంచి "మేస్టారూ మీరు ఇక్కడే వుండాలి. ఎక్కడికీ వెళ్ళకూడదు" అన్నారు. "అలాగే నేను ఈ మంచం మీదనే పడుకుంటా. మీరు నిద్రపోండి. అంకెలు లెక్కపెడితే నిద్ర పట్టేస్తుంది" అని సిగరెట్ వెలిగించాడు వాసు.

వీధి మెట్లమీద చెప్పుల చప్పుడైంది. రామగోపాలం. అతను పట్టణంలో హైస్కూలు టీచరు. అతనింట్లోనే ఓ గదిలో అద్దెకుంటున్నాడు వాసు.

"పిల్లలు పడుకున్నారా? నీ నైట్ డ్యూటీ బాగుందయ్యా మేస్టరూ. పేపరు చూశావా? సంజీవరెడ్డిని కేండిడేట్‌గా నిలబెట్టి, అంతరాత్మ ప్రబోధం అని స్లోగన్ వేసింది ఇందిరమ్మ. ఏమైనా ఘటికురాలు" అంటూ మెట్లెక్కాడు రామగోపాలం.

"అంతరాత్మ వుంటే దాని ప్రబోధం మంచిదే. అది ఎందరిలో కన్నూ, కాలూ సరిగ్గావుండి పని చేస్తోందీ అనేదే ప్రశ్న. అంతరాత్మనే అన్నీ వదిలేసే యోగ్యత మనుషులకి ఉంటే అప్పుడు గవర్నమెంటు అవసరమే ఉండదు" వాసు వీధరుగుమీదకి వచ్చాడు.

"భలే రసాన్ని వేశావే. ఆ అంతరాత్మ గారితో నాకు పరిచయం లేదుగాని- దేశం కోసం, ఆదర్శంకోసం మోసం చేసినా తప్పులేదనే దృష్ట్యా ఆమెనే సమర్థించాలి మనం, సోషలిజం ముఖ్యంకదా, వ్యక్తుల కన్నా సమాజం గొప్పది—" నవ్వాడు రామగోపాలం.

వాళ్ళిద్దరూ వీధరుగు మీద మెట్లకి అటూ ఇటూ కూర్చుని చర్చ కొనసాగించారు. రాత్రి పది అయింది. ఇంట్లోంచి ఓ గావుకేక వినిపించింది- నిద్దట్లోనే అరుస్తున్నాడు రామం. విని లోపలికి పరుగెత్తాడు వాసు. రామం, ఉమ కావిలించుకుని గట్టిగా ఏడుస్తున్నారు.

## 2

రెండు వాటాలకీ మధ్య నున్న తలుపు గడియ తొందరగా తీసి తలుపు దబ్బున తెరిచి అక్కడికొచ్చింది శకుంతల. వీధిలోంచి "నే వెళ్ళొస్తా వాసూ, పొద్దుపోయింది" అని కేకవేశాడు రామగోపాలం. ఏడుస్తున్న పిల్లలతో సతమతమవుతున్న వాసుని లేవమని చెప్పి, తనక్కడ కూర్చుని, వాళ్ళ తలలు నిమురుతూ గబగబా కథ చెప్పసాగింది శకుంతల." అనగనగా ఓ రాజుగారు. ఆయన కోట సదుపాయంగాలేక ఒకళ్ళింటో అద్దెకు దిగారు. ఆయన కిద్దరు పిల్లలు. వాళ్ళ పేర్లుకూడా మీలాగే రామం, ఉమానూ. రామం ఎప్పుడేడ్చినా ఉమా ఏడుస్తుంది. పాపం రామం చిన్నవాడుకదా-అక్కకూడా ఏడిస్తే వాడి గొంతు ఎవరికీ వినిపించదు. అందుకని ఉమ ఏడుపు మానేసేది. అక్క ఏడవక పోతే నేనేనా ఏడవడం అని రామం మానేసేవాడు. ఇంతలో పెద్ద నెమలి వచ్చింది వాళ్ళింటోకి" పిల్లలు నిద్రపోయారు. ఎంతో

రు. 1000-00 విలువగల బహుమతులు గెలవండి ఎంట్రీ ఫీజు లేదు.

మొదటిబహుమతి : వాచీలు. కెమెరాలు. టేపు రికార్డర్. రికార్డ్ ప్లేయర్స్. జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్.ఏదో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు అమ్మకం ధరపై రు. 70/-ఇతర వాటితో వేరుగా వున్న దానికి మొదటి బహుమతి. అదే విధంగా వున్నదానికి కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు న్యాయ రీత్యా చట్టబద్ధమైనది.

సహాయమునకు మొత్తం 38

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 14 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

నిబంధనలు : తెల్లకాగితముపై 16 గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 3 (మూడు) నుండి 18 (పదునెనిమిది) వరకు గల అంకెలను ఒకేసారి మాత్రమేవాడి ఎటుకూడినా మొత్తం 42 (నలభై రెండు)వచ్చునట్లు వేయాలి. బహుమతి గెలిచినవారికి పోస్టేజీ. ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియ పర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో తెలియపర్చిన విధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. జ్యూరిస్‌డిక్షన్ ఢిల్లీలోనే. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు రు. 101/-ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. ముగింపు తేది. 25-10-78

KUMAR TEXTILES (WAJ) 13, Kundan Nager, DELHI-110092

ఉత్సుకతతో కథ వింటున్న వాసునిచూస్తూ "మేస్టారూ! మీరు భోంచేశారా?" అంది శకుంతల.

ఆ ప్రశ్న విని ఉలిక్కిపడ్డాడు వాసు. 'అన్నం తిన్నావా?' అని తనని ఇలా ఆదరించే అనుభవం ఆగిపోయి పదేళ్ళయింది అతనికి. ఓక్షణంలో తేరుకొని 'భోజనమా! అబ్బే అదేం పరవాలేదండి. మరో విషయం. మీకెందుకు శ్రమ....' అంటుంటే

"పదండి మీకు అన్నం పెడతాను." అని గదిలోంచి వెళ్ళిపోయింది శకుంతల. ఆమె వెంటవెళ్ళి భోజనం చేసివచ్చి, పిల్లల మంచాన్ని ఆనుకొనేవున్న పెద్దమంచం మీద నడుం వాల్చి సిగరెట్ కాలుస్తున్న వాసు మనస్సులో శకుంతల ఇందాక మాట్లాడిన మాటలు చెదురు మదురు జల్లుల్లా గుర్తొచ్చి పోతున్నాయి. రెండు నిమిషాల్లో నిద్రలోకి జారుకున్నాడు వాసు.

## 3

అలా ఎంతసేపైందో వాసుకు మెళుకువ వచ్చింది. మగతగా కళ్ళు తెరిచి కాలుతున్న సిగరెట్‌ని మూలకి విసిరేశాడు. కళ్లు మూతలు పడుతున్నాయి. శకుంతల ఈ గదిలోంచి వెళ్ళిపోతోంది. తలుపు మూసిన చప్పుడైంది.

నిద్ర పడుతోంది. మళ్ళీ తలుపు తెరిచిన చప్పుడు. పల్లెటూరి పాతకాలపు భారీ తలుపులు. తెరిచినా పెద్ద చప్పుడు చేస్తాయి. పల్లెటూళ్ళలో రహస్యాలు దాగవుసుమా అని అవహేళనగా కీచుగా నవ్వుతున్నట్లు! వాసు కళ్ళు తెరిచి అటు చూశాడు. మళ్ళీ శకుంతల. ఓ క్షణం కంగారుగా అటూ, ఇటూ చూసి తలవంచుకుని మళ్ళీ తన గదిలోకి వెళ్ళిపోతోంది. వాసు కళ్ళు మూసుకున్నాడు. పిల్లలు నిద్రపోతున్నారో లేదోనని చూసేందుకు వచ్చిందేమో....

మళ్ళీ వచ్చింది శకుంతల, నెమ్మదిగా మధ్య మధ్య ఆగుతూ వచ్చి అతని మంచం దగ్గర నిలబడింది. ఆమె బరువైన ఊపిరి వినపడి కళ్ళు తెరిచాడు వాసు. ఆమె శరీరం నించి విచిత్రమైన పరిమళం వెలువడుతోంది.

మత్తుతో, నిషాతో, హఠాత్తుగా ఆమెను తనమీదకు లాక్కున్నాడు వాసు. ఆమె అతని మీద బోర్లాపడింది. 'అమ్మయ్యా' అన్నట్లు నిట్టూర్చింది. తన రెండు చేతులూ ఆమె వీపు మీద అదిమి "శకుంతలా!" అన్నాడు వాసు చీకట్లో కనపడని మనిషిని పోల్చినవాడిలా.

"ఇక్కడొద్దు పిల్లలు చూస్తారు. వెన్నెట్లోకెళ్ళిపోదాం" అంది శకుంతల.

ఆమె పాదాలు నేలకు అంటీ అంటనట్లు ఆమెను పైకి ఎత్తి కావిలించుకుని, తలుపు తీసి పెరట్లోకి నడిచాడు వాసు. అక్కడ చెట్లనీడలో నిలుచున్న అతని మెడచుట్టూ చేతులు బిగించింది శకుంతల. "నన్ను ఎత్తుకుని వస్తే ఆయాసం రాలేదూ?" సన్నగా అడిగింది.

వాసు గట్టిగా నవ్వాడు. కవి అయితే "ఓ ప్రియా నాకీ నేలమీద బాగోలేదు. నన్ను నక్షత్రాల చెంతకి తీసుకెళ్ళు. చంద్రవంకని నా సిగలో అమర్చు" అని పాడిస్తాడు అమ్మాయిలచేత. ఇప్పుడు శకుంతల "నన్ను ఎత్తుకువస్తే ఆయాసం రాలేదు" అని అడిగింది తనని. తనకి ఆయాసం రాలేదు. ఆనందంతో మొదలై ఆనందంతో ముగిసే అనుభవం ప్రణయం. ఇది తనేనాడూ కోరలేదు. ఒళ్ళో పడింది తనే వచ్చి.

## 4

కళ్ళు కనపడని పిల్లలా అతని వళ్ళంతా తడుముతూ ఏదో మాట్లాడుతోంది శకుంతల. వెన్నెల వికసించిన తెల్ల కలువలా వుంది. దొడ్లో చెట్లన్నీ - చిన్నవీ పెద్దవీ- ఏవో అద్భుత దృశ్యాన్ని చూస్తూ ఊపిరి బిగబట్టి నిలిచివున్న మనుషుల్లా కనిపించాయి వాసు కళ్ళకి.

నేలమీద వెన్నెల్లో వెన్నెలై కలిసిపోతున్నట్లు పరుచుకుని ఉన్న శకుంతల చీర మీద వాళ్ళు ఎప్పుడు చేరారో, ఏం మాట్లాడుకున్నారో. ఒకరి నొకరు ఏం చేశారో, ఎంతసేపు అలా ఉన్నారో—

గంటలు నిమిషాల్లా, నిమిషాలు కొత్త జన్మల్లా.

భయపడిన పిట్టకేకలా రాముగొంతు వినిపించింది. శకుంతల వాసు చేతుల్ని వదులుచేసి ఇంట్లోకి పరుగెత్తింది ఒంటిమీద నూలుపోగు లేదనే ధ్యాసకూడా లేకుండా. అక్కడున్న నలిగిన చీర, జాకెట్ ఉండగాచేసి పట్టుకుని వెనకాలే వెళ్ళాడు వాసు.

పిల్లల మంచంమీదే అంచున ఒదిగి వాళ్ళని జోకొడుతోంది శకుంతల. నిద్దట్లో కలవరిస్తున్నట్లు వాళ్ళకి ఏదో చెప్తోంది. చూస్తూ వుండిపోయాడు వాసు.

గొప్ప కళాకారుడు చిత్రించిన నగ్న చిత్రంలా వుంది శకుంతల. ఎంత అమాయకంగా వాళ్ళ పక్కవి చేరింది! అనుభవంలో అమాయకత్వమేవుంటుంది. లోతులేని ఆలోచనే అనుభవాన్ని మంచి అనీ, చెడ్డ అనీ నిర్ణయిస్తుంది. భూమిని సున్నితపు త్రాసులో తూచడానికి తయారౌతుంది మనిషి బుద్ధి. శకుంతల మూర్తీభవించిన అమాయకత్వం అనుకున్నాడు


ప్రతేడి 15-10-78
స్వామి అయ్యప్ప
SWAMY AYYAPPA GROUP A.P.S.F.
గ్రూప్ లో
బహుమతులు
37,655.
బహుమతుల విలువ
రు. 6,47,425
ఉచిత బహుమతులు
రు. 3,50,000
25% లాభం
స్వామి అయ్యప్ప దేవాలయంకు విరాళముగా ఇవ్వబడును.
ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్స్
పి.బి.నెం. 47. జె.ఎ.రోడ్డు.
రాజమండ్రి-533101
బ్రాంచి : టి. వి. రాఘవయ్య పార్కు ఎదురు. బందరు రోడ్డు, విజయవాడ-2
రీజనల్ ఆఫీసు : నాంపల్లి స్టేషన్ రోడ్, 5-8-107, హైదరాబాద్
బ్రాంచీలు : కర్నూలు, ఆదోని, అనంతపూర్, కడప, రాజంపేట, ఏలూరు, మార్కాపురం, నర్సీపట్నం. కొత్తగూడెం, కొవ్వూరు, భద్రాచలం. నల్గొండ. ఖమ్మం. కొత్తగూడెం, బూర్గంపాడు

## ఆనందమార్గం

ఇద్దరు స్నేహితులు ఇలా మాట్లాడుకుంటున్నారు.

ఒకడు : మన నిరుద్యోగ సమస్య తీరాలంటే ఏం చేయాలి బ్రదర్?

మరొకడు : మన ఆడవాళ్ళకి ఎలాగూ ఉద్యోగాలున్నాయిగదా! వాళ్ళు చేసే వంటపని, ఇంటిపని మనం స్వీకరిస్తే నిరుద్యోగ సమస్యే వుండదు.

—బత్తుల లక్ష్మి

★

ప్రయివేటు మాస్టారు : ఏరా రాము! నా నెల జీతం 10 రూపాయలు అయితే ఒక రూపాయి ఇసున్నావు?

రాము : సున్నాకి విలువ లేదని మీరేకదండీ నిన్న చెప్పారు.

మాస్టారు : ? ? ??

—బచ్చు రాధాకృష్ణ

★

ఇద్దరు మిత్రులు బజారులో కలుసుకుని చాలాసేపు ఇలా మాట్లాడుకున్నారు.

ఒకడు : ఆడవాళ్ళ పెత్తనం నాకు నచ్చదు మా ఆవిడకి నేనంటే హడల్!

ఇంకొకడు : నాకూ అంతే! నా భార్య నేను చెప్పినట్లు వింటుంది. తెలుసా?

మొదటివాడు : బాబోయ్! నేవచ్చి గంట దాటింది. మా ఆవిడ ఇప్పుడు అన్నం పెట్టదు వెళుతున్నా.

రెండవవాడు : మీ ఆవిడ అన్నం పెట్టదు! మాఆవిడ చీపురు పట్టుకుని వుండకపోతే చాలు.

—యస్. ఉదయ కుమారి

★

ఇద్దరు ప్రేమికులు ప్రశాంత ప్రదేశంలో కూర్చుని ఇలా మాట్లాడుకుంటున్నారు.

గోపి : రాధా! కర్త. కర్మ. క్రియ అంటే ఏమిటి? మా నాన్నగారు పిలల్ని అడిగారు.

రాధ : మనం ప్రేమించుకోటానికి మీ నాన్న కర్త-నిన్ను ప్రేమించటం నా కర్మ-నిన్ను వదిలించుకోవటమే నా క్రియ-అని విసురుగా వెళ్ళిపోయింది.

—పెండెం సాంబశివరావు

★

రెండవతరగతి లెక్కల మాస్టరు బోర్డుమీద + గుర్తు వేసి "ఇదేమిటో చెప్పగలవా రాము" అని అడిగాడు.

రాము : సినిమాలో రైళ్ళు, కార్లు పడిపోయినప్పుడు, అబ్బాయిలకి దెబ్బలు తగిలినప్పుడు మొహమ్మీద అలాంటిది అంటిస్తారండీ.

—పి. బ్రహ్మయ్య

వాసు. అనిర్వచనీయమైన జాలీ, ఆనందం, ప్రేమా మరోసారి పొంగివచ్చి అతని ఒళ్ళు నిలువెల్లా జలదరించింది.

వాసు శకుంతల మీదికి వంగి నెమ్మదిగా కావిలించుకున్నాడు. "పడుకో ఇంక" మగతగా అంది ఆమె. వాసుకి మళ్ళీ గుండెలు పులకరించాయి. ఆమె వొంటిమీద చీర కప్పి పక్కనున్న మంచంమీద కూర్చున్నాడు. తనకి తెలియకుండానే చేతులు జోడించి గది నాలుగువేపులా ఇంటి కప్పుకీ, నేలకీ నమోవాకాలర్పించాడు. అందరూ నిద్రపోయారు.

మరో గంటలో ఓ కోడి లోకమైకూసింది మేలుకోండి పిల్లలూ అన్నట్లు.

ఉలిక్కిపడి లేచిన శకుంతల పక్కమంచం మీదున్న వాసుని చూసి క్షణం బిత్తరపోయి, మరుక్షణం వంగి అతని రొమ్ముమీద తల ఆనించి వెక్కి వెక్కి ఏడవసాగింది. అనుభవానికీ అనుభవానికీ మధ్య ఆలోచన వస్తుంది. ఆలోచనలో దుఃఖమే ఉంది.

వాసు కళ్లు తెరిచి ఆమె తల వీపు నిమురుతూ ఆమెను ఏడవ్వద్దని చెప్పలేదు. చంద్రుడు మాయమయ్యాక కృంగిపోయిన కలువల్ని ఎవరూ వద్దనరు. వెన్నెల రాగానే అవే వికసిస్తాయి.

ఐదు నిమిషాలు పోయాక లేచి నిలబడి చీర కట్టుకుని "ఇదంతా నిజమేనా- వాసూ" జాలిగా అడిగింది శకుంతల. "నిజమే. కావలిస్తే నన్ను ముట్టుకు చూడు" అన్నాడు వాసు. బెదురుతూ అతన్ని మునివేళ్ళతో తాకి మళ్ళీ ఏడవసాగింది శకుంతల.

"శకుంతలా నే వెళ్తానింక. రేపు మళ్ళీ కలుస్తా. మన ప్లానంతా గుర్తుందిగా. ఎలుండీపాటికి బెజవాడలో వుంటాం. అక్కడే మన పెళ్ళి. మన ఫ్రెండ్స్ చాలామంది వున్నారక్కడ. నా కుద్యోగం దొరికే వరకూ వాళ్ళ ఇళ్ళలోనే మనం వుండచ్చు" ఊరడించాడు ఈసారి.

అప్పుడప్పుడే కళ్ళు తెరుస్తున్న వీధుల్లోంచి తన రూంకి వెళ్తున్న వాసుకి నడుస్తుంటే పాదాలకి నేల తగుల్తున్నట్లు లేదు. నిన్నటివరకూ ఆమె ఎవరో, తనెవరో. తోక తెగిన నక్కల్లాంటి కొందరు మహాత్ముల బోధల ఫలితంగా తను అవలంబించిన బ్రహ్మచర్యం ఒక్క నిజమైన అనుభవంతో మాయమైంది. శకుంతల తనకి ఇరవైఏళ్ళు తనతో కాపురం చేసినంత దగ్గిరై పోయింది!

ఇంటికి చేరి స్నానాదికాలు పూర్తిచేసుకుని రాత్రి జరిగిన సంగతి రామగోపాలం చెవిన వేశాడు వాసు. రామగోపాలం కేవలం అతని ఇంటి ఓనరే కాదు. ఎంతో సన్నిహిత మిత్రుడు. అంతేకాదు ఓ రకం భక్తుడు. పుస్తకాలు తెగచదివి ఆలోచన తెగక సాధించలేని ఆదర్శాల బరువుతో మనసుకి గూనొచ్చినట్లైన రామగోపాలానికి వాసు ఆదర్శ జీవితం, బలం, నిష్కల్మషత్వం అంటే ఎంతో గౌరవం. వాసు నిజమైన దేశభక్తుడనీ, మరో నూరుమంది అతని లాంటి వాళ్ళుంటే మన దేశం రష్యా, అమెరికాల్ని మించిపోతుందనీ అతని అంచనా.

అంతా విని, షాక్ నుంచి కొంచెం తేరుకుని "జరిగింది చాలు. ఇక ఆపెయ్ వాసూ. నీకా పిల్లతో పొత్తేమిటి-" విచారంగా అన్నాడు రామగోపాలం దేశానికి జరగబోతున్న నష్టం అంచనా వేస్తూ.

వాసు శకుంతల దగ్గర్నించి వచ్చి నూరు నిమిషాలైంది. కాని ఆమె పొత్తిళ్ళలో జన్మించి ఎదిగిన అతని నూతన వ్యక్తిత్వం నడక అలవాటైన లేగదూడలా గంతులేస్తోంది. అతని మనస్సు మేఘాల మధ్య పెద్ద తోక ఆడిస్తూ ఎగిరేస్తున్న పెద్ద గాలిపటంలా వుంది. ఆమె ఎడబాటు గాలిపడగని గాలిలో ఎగరడానికి అవసరం అయిన దారంలాగా. వ్యక్తిని ఎదగనిస్తూనే అతని స్వేచ్ఛకి పగ్గం వేస్తూ, భూమివైపు లాగే సామాజిక సూత్రాలలాగే కొంచెం దిగజారుస్తోంది. తల్చుకుంటేనే ఆనందంగా ఉందతనికి. ప్రస్తుతం ఉన్న ఎడబాటు బెల్లం పానకంలో ఓ కారపుజీరవేసిన మిరియపు పొడిలా నిషా కలిగిస్తోంది.

వాసు అడ్డంగా తల ఆడించాడు. "ఆ పిల్ల నాకు కొద్ది నిమిషాల్లో ప్రాణంలో ప్రాణం, ఆత్మలో ఆత్మ అయిపోయింది రామగోపాలం!" అన్నాడు.

"ఇన్నాళ్లూ స్త్రీ సంపర్కం లేనందువల్ల ఇప్పుడీ ఛాన్సు రావడంతో వచ్చిన పిచ్చితనమిది వాసూ. వద్దు వాసూ. నీ స్వార్థం చూసుకోకు. దేశసేవ ఎలా చేస్తావు సంసార బాధల్లోపడి కొట్టుకుంటూ. అప్పుడు నేనే రైటంటావు. నీ మేలుకోరి చెప్తున్నాను-" రామగోపాలం గద్గద స్వరంతో వేడుకున్నాడు. ఆ క్షణంలో దిక్కులేని భారత దేశం భవిష్యత్తు అతని కళ్ళముందు ఆడుతోంది.

ఇద్దరూ గంటన్నర వాదించుకున్నారు. రామగోపాలం యావచ్ఛక్తీ వినియోగించాడు వాసు మనస్సు మళ్ళించడానికి. వాసు లొంగలేదు.

అంచేత రామగోపాలమే లొంగాడు.

వాళ్ళ ప్రయత్నాల్లో సాయ పడానికి ఒప్పు కున్నాడు.

సాయంత్రం ప్రైవేట్ చెప్పడానికి వెళ్ళిన వాసుకి శకుంతల అంతర్వేది తీర్థా న్నించి తిరిగొచ్చిన తన తలి తండ్రుల్తో ఊరికి వెళ్ళిపోయిందని తెలిసింది. తాపీగా ఉమ, రామాలకి పాఠాలు పూర్తి చేసి ఇంటికి వచ్చాడు. తను ప్లాన్ కొంచెం మార్చాలి, అంతేగా. కొత్త ప్రోగ్రాం వివరిస్తూ ఉత్తరం రాసి ఓ కుర్రాడికిచ్చి సైకిల్‌మీద పంపించాడు వాసు. మొద్దు పెన్సిల్తో "సరే" అని దానిమీదే రాసి పంపింది శకుంతల.

రామగోపాలం ఇది తెలిసి "కాని నువ్వా వూరు వెళితే బాగుండదు. శకుంతలతండ్రి లక్షాధికారి తెలుసా? నువ్వక్కడ ఏం పొర పడినా ప్రమాదం" అని హెచ్చరించి "అయినా ఈ గొడవ నీ కెందుకయ్యా. దేశానికి తాళి గట్టిన పవిత్రుడివి నీకీ లంపటం" అని బోధమొదలెడితే, చివరి వాక్యం వినిపించుకోకుండా నీవన్నదీ నిజమే రామగోపాలం. నేను వెళ్ళకూడదు ఆ ఊరు, నువ్వెళ్ళి — నీకు వాళ్ళందరూ పరిచయమేకదా — శకుంతలని కాలువ గట్టున లాకులదగ్గరకు తీసుకురా కొంచెం పొద్దుపోయాక. అక్కడ నేను నా సామా న్లతో ఉంటాను. బస్సక్కడే ఎక్కేస్తాం." అన్నాడు వాసు.

"సరే అదెంత. ఆ మాత్రం కష్టపడ లేనా. అయినా కష్టమేముంది" అన్నాడు రామగోపాలం.

## 7

సాయంత్రం ఆరింటికి మూడుసంచుల్తో రోడ్డెక్కారు వాసూ, రామగోపాలమూ. లాకుల్దగ్గర వాసు సంచుల్తో ఆగిపోయాడు. రామగోపాలం సైకిలెక్కి శకుంతలని తేడానికి వెళ్ళాడు. ఓ గంట గడిచింది. వాసు నిలబడే నిన్నరాత్రిలోకి పోయి వెన్నెల్లో వెన్నెలలాంటి ఓ పిల్ల పక్కన పడుకుని వున్నాడు.

"రాదుట" రామగోపాలం మాటతో త్రుళ్ళిపడ్డాడు వాసు.

"ఎందుకు రాదు?"

"రానంది-" రామగోపాలం ఏదో చెప్తు న్నట్లు అతని పెదవుల కదలిక కనిపి స్తోంది కాని, మాట వినపడ్డంలేదు వాసుకి. హఠాత్తుగా సినీమాలో సౌండ్ ఫెయిలయి నట్లు ఉషారుగా టెన్నిస్ ఆడుతూ గుండె ఆగి మనిషి (చచ్చి) ఆట మానేసినట్లు, వాసు అలా ఉండిపోయాడు. బస్ వచ్చింది. బస్సెక్కేశాడు. "వాసూ వాసూ.. నీ సంచులు" అంటూ అతను బస్సెక్కడం ఊహించని రామగోపాలం పరుగెత్తాడు. బస్ ఆగలేదు.

తలతెగిన కోడి పదడుగులు గింజు కుంటూ పరుగెత్తినట్లు వాసు ఎటో తెలీ కుండా దేశం తిరగసాగాడు. కరెంట్‌షాక్ చచ్చేలా తిని బతికిన కుర్రాడు మళ్ళీ ఎల క్ట్రిక్ స్విచ్ ముట్టుకోకుండా కొన్నేళ్ళున్నట్టు శకుంతల గురించి ఆలోచనే దూరమైంది అతనిలో. డిగ్రీలున్నవాడు కనుక ఉద్యో గాలు దొరికేవి. సగం చచ్చినవాడు కనుక వెంటనే పోయేవి. చివరకు ఒక బ్లాక్ మార్కెటీర్ పంచన చేరి అతనికి దొంగ లెక్కలురాసిపెట్టి, అతని శిక్షణలో వికసిం చిన డబ్బుపిచ్చితో మంచి స్మగ్లర్‌గా పేరు పొందాడు వాసు.

శకుంతలని కలిసి ఆరేళ్ళు. ఆరేళ్ళ శకుంతలని మరచి. ఆలోచనని విడిచి ఆరేళ్ళు. ఇన్నేళ్ళూ హృదయాన్ని రాళ్ళతో నింపుకుని....

ఆ రాళ్ళలో కొన్ని పెట్టి కొన్న ఖరీ దైన నీలి రంగు కారు వేసుకుని మళ్ళీ శకుంతలకోసం వెతక సాగాడు వాసు.



సంపూర్ణ ఆరోగ్యానికి 3000 ఏండ్లనుంచి ప్రఖ్యాతిపొందిన

డాబర్ చ్యవనప్రాశ కుటుంబ ఆరోగ్యాన్ని నాలుగువిధాలుగా మెరుగుపరుస్తుంది.

1. శరీర కణాలను నిత్యం యవ్వనంలోఉంచుతుంది.
డాబర్ చ్యవనప్రాశ శరీర కణాలు అరిగి, తరిగి పోయే ప్రక్రియ వేగాన్ని తగ్గిస్తుంది.

2. శరీర రోగ నివారణశక్తి పెంచుతుంది.
డాబర్ చ్యవనప్రాశ మొత్తం శరీర రోగ నివారణ శక్తి పెంచుతుంది. దగ్గు, రొంప నివారణకు కూడా మంచిది.

3. చురుకుదనం పెంచుతుంది.
డాబర్ చ్యవనప్రాశ పిల్లలలో చురుకుదనం పెంచుతుంది. వృద్ధాప్యంలో మానసిక, శారీరక శక్తులను పెంచుతుంది.

4. జీవకణ నిర్మాణ శక్తి.
డాబర్ చ్యవనప్రాశ శరీరం సక్రమంగా పెరిగి,దారుఢ్యంగా ఉంచుకోడంలో తోడ్పడుతుంది.

### దేవతల వంటకం

3000 ఏండ్ల క్రితం, చ్యవనుడనే ఋషి తన యవ్వనాన్ని తిరిగి పొందేందుకు, దేవతలవైద్యులు ఆయనకు చ్యవనప్రాశ వాడమన్నట్టు చెబుతారు. ప్రపంచంలోని ప్రాచీన టానిక్ అయిన చ్యవనప్రాశను, ఇప్పుడు డాబర్‌వారు ఆధునికంగా, రుచిగా, తయారు చేస్తున్నారు.



సి విటమిను సంపన్నంగా ఉండి తీపి, పులుపుల చక్కటి రుచితో సహజ రూపంలో లభించే మిశ్రమం

1 కి.గ్రా. డబ్బాతో చెమిచా ఉచితం

ఆరోగ్య సంరక్షణకు ఆయుర్వేద కొషధం డాబర్ చ్యవనప్రాశ

డాబర్ చ్యవనప్రాశ

అన్ని మందుల దుకాణాల్లోనూ, కెమిస్టులవద్దా లభిస్తుంది.

శకుంతల ఓ ఊళ్ళో ఓ పేటలో పేరుపడ్డ పడుపుకత్తెగా వుంటోందని తెలిసింది.

ఆమె ఎడ్రస్ వున్న ఇంటి తలుపు కొట్టాడు వాసు. శకుంతలే తలుపు తీసింది. పడుపువృత్తి ఆమెకూ నచ్చలేదు. కళ్ళు మినహాయించి ఒళ్ళంతా మారిపోయింది. వాసుని చూడగానే కావిలించుకుని ఏడవ సాగింది. "ఆ రోజు ఎందుకు రాలేదు?" వాసు అడిగాడు. మళ్ళీ ఏడుపే జవాబు.

## 8

వీధిలోంచి ఓ పాప అరిచింది. "మన అమ్మాయి రాధ....నువ్వు వీధిలో ఆడుకోమ్మా వెళ్ళి" అని తలుపు మూసింది శకుంతల.

"ఆ రోజు ఎందుకు రాలేదు?" అని మళ్ళీ పరామర్శించాడు వాసు.

"నువ్వెందుకు రాలేదు?" నీరసంగా ఏడుస్తూ అతని రొమ్ముకి మొహం ఆనించింది శకుంతల. ఆమె కోసం తను నేరుగా వెళ్ళకుండా రామగోపాలాన్ని పంపి ఎంత దారుణం చేశాడు తను! కాని హృదయం బాధపడ్డం పెద్ద సమస్య కాదిపుడు వాసుకి. తేలిగ్గా నవ్వేసి "వచ్చానుగా ఇప్పుడెళ్ళి పోదాం. మనకిప్పుడు డబ్బుబాధ కూడాలేదు" అన్నాడు.

తలుపు చప్పుడైంది. వాళ్ళు తెరవలేదని విరిగిపోయేలా తోస్తున్నారు ఎవరో. ఆమె తలుపు తీసింది. వచ్చింది ఆమె సంరక్షకుడు. ప్రతీ వుంపుడుకత్తే ఒక గాలిపటం. నాలుగు గోడల్నీదాటి ఎగర గలదు గాని అక్కడఆపేసే ఓ తాడువుంది. ఆ తాడే తార్పుడుగాడు. వచ్చే "పేసెంజర్లతో వీళ్ళు చనువు పెంచుకోడం వాడికి ఇష్టం వుండదు. "వ్యక్తిపరంగా వుండడం స్త్రీకి పనికిరాదు. సమాజపరం కావాలి" అనేది అంతర్జాతీయ తార్పుడుగాళ్ళ మేనిఫెస్టోలో మొదటి సూత్రం.

ఈ తార్పుడు తత్వశాస్త్రం అంటే అవగాహన తక్కువైన వాసు వాణ్ణి మాటల్తో కన్విన్స్ చేయబోయాడు. కుదరలేదు. ప్రత్యక్ష చర్య అవసరం అయింది. ఇద్దరికీ దెబ్బలు బాగానే తగిలాయి. పోట్లాట చుట్టుపక్కలుండే ఇల్లాళ్ళు లేచి ఇళ్ళ జనాల్ని ఆకర్షించింది పోలీసులతోబాటు.

పోలీసులు వాసుని తీసుకెళ్ళారు. మీసా ధర్మాన కోర్టులూ, విచారణలూ వగైరా చికాకులు ఏవీ లేకుండా 'నక్సలైట్' అనే బిరుదమూ, జైలర్ల ఆతిథ్యమూ లభించాయి వాసుకి.

* * *

1977 ఎమర్జెన్సీ లాంటి దక్షయజ్ఞంలో వత్నాడిన సూర్యుడి ముసలి ఎండ నీడలో వేగాన్ని పుంజుకుంటూ వెళ్తున్న వాసు నీలిరంగు ఫారిన్ కారు ఆగిన చోట ఆగకుండా వెళ్ళిపోతోంది. శకుంతల కోసం అతను గాలించనీ ఇళ్ళూ, ఊళ్ళూలేవు. ప్రకృతి రహస్యాన్ని పూర్తిగా భేదించదల్చుకున్న వెర్రి సైంటిస్ట్‌లా దిక్కుతెలీని ప్రాంతంలోకి వెళ్ళిపోతున్నాడు వాసు. వెళ్ళినకొద్దీ శకుంతలకి బదులు డబ్బు అతని ఒళ్ళో పడుతోంది. డబ్బు దొరికిన కొద్దీ శకుంతల కోసం గాలింపు. ఈ అన్వేషణలో ఎన్ని నారీ హృదయాల అంచుల్ని అందుకున్నా. అతనికీ తనకు అందికూడా అందని శకుంతలనే అందుకోవాలనే ధ్యాస పెరుగుతోంది.

ఈ తీరనికాంక్ష అలాగే అతనిలో నిల్చిపోగా, అతని నీలికారు మాత్రం తొండలా, స్మగ్లర్‌లా, రంగులు మార్చుకుంటూ, వెళ్ళిపోతూ, ఓ నాడు రోడ్డుకడ్డంగా నడుస్తున్న ఓ మనిషికి మరో క్షణంలో చావు దెబ్బ కొట్టబోయి, కీచుమంటూ ఆగింది. ఆ మనిషి క్రింద పడబోయి, ఎలాగో ఆపుకుని, కారు తలుపు తెరిచిన మనిషి తాలూకు మెరిసే విదేశీ బూట్లని చూసి విస్తుపోయాడు.

బూట్లనుంచి, ఫారిన్ సూట్ మీదుగా, ఖరీదైన జీవితంతో మెరుస్తున్న వాసు ముఖం చూశాడు రామగోపాలం. అతనికి దగ్గరగా వచ్చి "నువ్వా వాసూ. కారు నీదే? బాగుపడ్డావే. ఇదేనా రావడం? ఎక్కణ్ణించి?" అన్నాడు.

"జైలు నించి" డాష్‌బోర్డ్ మీదున్న లైటర్‌తో సిగరెట్ వెలిగిస్తూ వాసు.

"మీసాలో దొరికావా! దేశసేవకులకీ మర్యాద తప్పదుగా. బావుంది."

"సరేగాని నేనూ శకుంతలా వెళ్ళిపోదామని నేనిక్కడ నిలబడి ఆమెను తెమ్మని పంపేనుకదా నిన్ను. గుర్తుందా? ఆమె ఎందుకు రాలేదు?"

రామగోపాలం నవ్వేశాడు. "బాగుందయ్యా రామాయణంలో పిడకలవేటలాగా. నువ్వింత దేశ హీరోవి కావల్సినయోగం వుండగా ఎందుకు వస్తుందీ? వస్తే నువ్వింత వాడివి అయ్యేవాడివా? దేశం గతి—"

"అవున్లే. ఇంతకీ శకుంతల నీతో ఎందుకు రాలేదు?" విసుగ్గా అడిగాడు వాసు.


రామగోపాలం ఫెళఫెళా నవ్వాడు. నేనసలు వెళ్ళేకదా ఆమె రావడానికి! నేను నీ గొప్పతనం గుర్తించిన వాణ్ణని నీకు బాగా తెలుసు. నువ్వు అంత బాధ పడుతున్నావని ఆమె ఇంటివేపు వెళ్తుంటే రాయుడుగారు తోటలోకి వెళ్తూ నన్నూ రమ్మన్నారు. కొబ్బరి బొండాలు కొట్టుకు తాగాం. అక్కణ్ణించే తిరిగి నీ దగ్గరకి వచ్చేశాను. నీతోడు, నాకా మాత్రం వివేకం—"

"అసలు వెళ్ళలేదూ?" దూరాన మోగిన ఫిరంగి మోతలా ధ్వనించింది వాసు గొంతు.

"ఇప్పుడాగొడవ ఎందుకు? నువ్విప్పుడు నేషనల్ ఫిగర్‌వి—"

"కాదు. ఇంటర్నేషనల్ ఫిగర్‌ని. స్మగ్లర్‌కీ, కమ్యూనిస్టులకీ దేశంలేదు. నేనిప్పుడో ప్రముఖ స్మగ్లర్‌ని. అంటే అంతర్జాతీయవాదిని. అలాగే శకుంతల కూడా చాలా పైకొచ్చింది వంటింటి బానిసత్వంనుంచి. ఆమె సామాజిక స్థాయికి చేరి బజారు మనిషి అయింది."

సగం మెడతెగిన గొర్రెలా తల వాల్చేసిన రామగోపాలం "నిజం వాసూ. దేశం కోసమే, నీ మేలు కోసమే అలా చేశాను" అంటూ గొణుగుతూనే వున్నాడు వాసు నడుపుతున్న విదేశీకారు కాలవ లాకుల్ని దాటి దూసుకుపోయినట్లు గమనించక.



సిటీఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, భావన్నారాయణ వీధి, విజయవాడ-1